క్లుప్తంగా

మరిడమ్మకు పుష్పాభిషేకం



బంగారు, వెండి పుష్పాలతో పూజలు అందుకుంటున్న అమ్మవారు

పెద్దాపురం: స్థానిక మరిడమ్మ అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పాటు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, చండీహోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కె.శ్రీరమణి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని ఈఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం అమ్మవారికి కామాక్షి సప్లయ్ కంపెనీ ప్రొప్రైటర్ బూడిద వాసు అన్నదానానికి అవసరమైన స్టీల్ ట్రేను బహూకరించారు. ఆయనకు ఆలయం తరపున వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.

18న చలో విజయవాడ

పెద్దాపురం: ఈ నెల 18వ తేదీన మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి పిలుపునిచ్చారు. స్థానిక వరహాలయ్యపేట యాసలపు సూర్యారావు భవనంలో శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల విస్తృత స్థాయి సమావేశం కరక సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. ఇప్పటికీ భోజనాలు పెట్టడానికి అప్పుల భారంతో సతమతమౌతున్నామన్నారు. భోజనానికి అవసరమైన డబ్బులు సత్వరమే ఇచ్చి, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొట్టా లక్ష్మి, మేడిశెట్టి వెంకటకుమారి, రాజ్యలక్ష్మి, కరక లక్ష్మి, గాడి సత్యవతి, దుర్గ, సీఐటీయూ నాయకులు డి.క్రాంతికుమార్, నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్థక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి	
గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమీనాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429
తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594

మమ్మల్ని ఆపడానికి మీరెవరు?

- పోలీసులపై జనసేన కార్యకర్తల వీరంగం
- నిలువ నీడలేక అస్వస్థతకు గురై పలువురు ఆస్పత్రిపాలు



అస్వస్థతకు గురైన మహిళా కానిస్టేబుల్ దేవి

పిఠాపురం: మనల్ని ఎవడ్రా ఆపేది అంటు ఆ పార్టీ నాయకుడు చెప్పిన సినిమా డైలాగును వంట పట్టించుకున్న జనసేన కార్యకర్తలు అదే నినాదంతో రక్షణ కల్పించిన పోలీసులపైనే వీరంగం సృష్టించారు. పిఠాపురం మండలం చిత్రాడలో శుక్రవారం నిర్వహించిన జనసేన ఆవిర్భావ సభకు వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ అనే పదానికి అర్థం లేకుండా చేసారనే విమర్శలు వెల్లువెత్తాయి. నడి రోడ్లపై చిందులు తొక్కిన కార్యకర్తలు సభా స్థలి వద్ద విధుల్లో ఉన్న పోలీసులపై తిరగబడి మమ్మల్ని ఆపడానికి మీరెవరు అంటు పోలీసు ఉన్నతాధికారులపైనే చిందులు తొక్కారు.

అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్సలు

జనసేన ఆవిర్భావ సభ వద్ద ఏవిధమైన నిలువ నీడ లేక పోవడంతో సభకు వచ్చిన వారితో పాటు విధుల్లో ఉన్న పోలీసులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. సభ సాయంత్రం ప్రారంభమయినప్పటికీ ఉదయం నుంచి విధుల్లో ఉన్న వలంటీర్లు, పోలీసులతో పాటు సభకు వచ్చిన పలువురు ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురి కాగా అంబులెన్సుల్లో వారిని పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన కె.దేవి అనే కానిస్టేబుల్‌తో పాటు సత్యవతి, దుర్గాలక్ష్మి, ఒక బాలుడు, మరి కొంతమంది అస్వస్థతకు గురయ్యారు. వీరిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మంచు ముంచేసింది..

- విరివిగా పూసి ఆనక నేలపాలు
- మామిడి అమ్మకాలు ప్రారంభం
- ఆకాశాన్నంటనున్న ధరలు



కొత్తపల్లి మండలం కొండెవరంలో విక్రయానికి సిద్ధం చేసిన పచ్చి మామిడి కాయలు

పిఠాపురం: అమృతఫలం ఈ ఏడాది చేదెక్కనుంది. పూత దశలో విరగబూసినప్పటికీ మంచు దెబ్బకు మాడిపోయి రాలిపోయింది. ఇది దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుంది. పచ్చళ్లకు ఉపయోగించే పచ్చిమామిడి ధర అమాంతం పెరిగిపోగా దిగుబడి లేక నష్టాలు చవిచూస్తున్నామని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది మామిడి సీజన్ ప్రారంభమైంది. ఇప్పుడిప్పుడే పచ్చి మామిడి కోత ప్రారంభించారు. నియోజకవర్గంలో పచ్చి మామిడి వ్యాపారం ఎక్కువగా చేసే కొత్తపల్లి మండలం కొండెవరంలో పచ్చి మామిడి విక్రయాలు ఊపందుకున్నాయి. నిత్యం టన్నుకు పైగా విక్రయాలు సాగుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో కిలో రూ.20కి పైగా ధర పలుకుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల మామిడి వ్యాపారం ఊపందుకుంది. పచ్చళ్లకు ఉపయోగించే వివిధ రకాల మామిడికాయల వ్యాపారం ఊపందుకుంది. ఆరోగ్య ప్రదాయినిగా చెప్పబడే మామిడిని తినని వారుండరు. ముఖ్యంగా పీచు అధికంగా గల బంగినపల్లి, రసాలు, కొత్తపల్లి కొబ్బరి మామిడి పళ్లకు ఎక్కువ గిరాకీ ఉంటుంది. కలెక్టరు, కొబ్బరిమామిడి వంటి పచ్చి మామిడి కాయలను ఊరగాయలకు ఎక్కువగా ఉపయోగిస్తారు అందువల్ల మామిడి సీజన్ ప్రారంభంలోనే వీటికి గిరాకీ పెరుగుతుంది. ఊరగాయలకు ఉపయోగించే కేజీ పచ్చి మామిడి కాయలు రూ.28 నుంచి రూ.35 వరకు విక్రయించారు. ప్రస్తుత మామిడి సీజన్‌లో మంచు మామిడి పంటపై తీవ్ర ప్రభావాన్ని చూపడంతో ధర ఆశాజనకంగా ఉన్నా మామిడి దిగుబడి తగ్గి నందున పెట్టుబడులు కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయని రూ.వేలల్లో నష్టాలు వస్తున్నాయని మామిడి రైతులు వాపోతున్నారు. పొగమంచు వల్ల మామిడి పిందె దశలోనే నాశనం కావడం మామిడి దిగుబడిపై తీవ్ర ప్రభావాన్ని చూపిందంటున్నారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాల్లో సుమారు 48 హెక్టార్లలో మామిడి తోటలు సాగవుతుండగా దిగుబడి ఆశాజనకంగా లేదంటున్నారు. ప్రస్తుతం చిన్న సైజులో ఉన్న మామిడి కాయలను కూరలలో వినియోగించడానికి కోసి విక్రయిస్తున్నారు. టెంకలు ముదిరిన కాయలను పచ్చళ్లకు విక్రయిన్నారు. జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. గత ఏడాది నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం సుమారు వంద టన్నులకు పైగా మామిడి కాయల క్రయ విక్రయాలు జరగగా ఈ ఏడాది విక్రయాలు తగ్గనున్నాయి. అయితే మామిడి వ్యాపారులు తక్కువ ధరలకు పచ్చి మామిడి కాయలు కొనుగోలు చేస్తుండడంతో నష్టాల పాలవుతున్నామని ప్రభుత్వం మామిడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుకు మద్దతు ధర వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా పచ్చి మామిడి కాయలతో తయారు చేసే ఊరగాయలు, ఆవకాయ, మాగాయ వంటి పచ్చళ్ల తయారీలు ఊపందుకున్నాయి. ఎక్కడ చూసినా పచ్చడి మామిడి కాయల విక్రయాలు జోరుగా సాగుతుండగా ఇళ్ల వద్ద పచ్చళ్ల తయారీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



సామర్లకోటలోని కుమారారామ భీమేశ్వరస్వామి



సామర్లకోటలో లక్ష్మీదేవి గ్రామోత్సవం

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఫాల్గుణ మాసం, పౌర్ణమిని పురస్కరించుకుని ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు అల్లకి రాజ్‌గోపాల్ శర్మ, వేమూరి సోమేశ్వరశర్మ, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్, సన్నిధిరాజు వెంకన్నల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సమూర్తుల విగ్రహాలను పల్లకిలో ఉంచి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారిని అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు.

భక్తిశ్రద్ధలతో దుర్గమ్మ ప్రతిష్ఠ

స్థానిక పాత సామర్లకోటలోని చంద్రశేఖరస్వామి ఆలయంలో శుక్రవారం కనక దుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. అతిపురాతన ఆలయంగా పెంకుల షెడ్‌లో ఉండే ఆలయం గత ఏడాది తుపానుకు కూలిపోయింది. దాతల సహకారంతో ఆలయ కమిటీ నాయకులు, మహిళలు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప, పంచారామ క్షేత్ర ఈఓ బళ్ల నీలకంఠం, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ యార్లగడ్డ చిన్ని కౌన్సిలర్ బలుసు వాసు, ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి గ్రామోత్సవం

స్థానిక మాండవ్య నారాయణస్వామి ఆలయంలోని అమ్మవారి జన్మనక్షత్రమైన ఉత్తరను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయం నుంచి గజవాహనంపై గ్రామోత్సవం ప్రారంభించి గోదావరి కాలువపై ఉన్న కాలిబాట వంతెన మీదుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి, స్టేషన్ సెంటర్, గాంధీచౌక్, చిన్నవీధి, పెద్దవీధి, యార్లగడ్డవారి వీధి, నీలమ్మచెరువు, మఠంసెంటర్, అయోధ్యరామపురం, కొత్తూరు మీదుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి గ్రామోత్సవం ఆలయానికి చేరింది. ఆలయ అర్చకులు రఘురామ్ ఆచార్యులు, రవి కుమార్ ఆచార్యులు, శేషుబాబు ఆచార్యులు పూజాదికాలు నిర్వహించారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

- నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో–ఆర్డినేటర్ దొరబాబు



మర్లావ అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న దొరబాబు

పెద్దాపురం: మండలంలోని మర్లావలో ఇటీవల చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో–ఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. గ్రామానికి చెందిన సూర్యకాంతం ఇల్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వైస్ ఎంపీపీ మిరియాల రాజా ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండేందుకు పది వేల రూపాయల నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట మండల పరిషత్ ఉపాధ్యక్షులు మిరియాల రాజా, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పార్టీ రాష్ట్ర అయ్యరక సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, నాగబోయిన రాజుబాబు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హోలీ వేడుకలు



సామర్లకోటలో హోలీ వేడుకల్లో యువకులు



సందడి చేస్తున్న విభిన్న ప్రతిభావంతులు

సామర్లకోట: హోలీ వేడుకలను పట్టణంలోను, మండలంలోని అనేక గ్రామాల్లో శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మార్వాడీ కుటుంబాల వారు మరింత ఉత్సాహంగా ఈ హోలీ వేడుకలు జరుపుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

శాంతివర్ధనలో హోలి సంబరాలు

పెద్దాపురం: మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభా వంతుల పాఠశాలలో శుక్రవారం హోలి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ రాయవరపు సత్య అక్కడి విద్యార్థులతో హోలి పండుగను ఘనంగా చేసుకున్నారు.

బ్యాంకుల బంద్‌కు ఖాతాదారులు సహకరించాలి



క్రొవ్విడి శ్రీనివాసరావు దంపతులను సన్మానిస్తున్న ఎస్‌బీఐ యూనియన్ సభ్యులు

గండేపల్లి: ఎస్‌బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీల్లో జరగనున్న బ్యాంకుల బంద్‌కు ఖాతాదారులు సహకరించాలని ఎస్‌బీఐ, ఎస్‌యూఏసీ, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, నేషనల్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ జనరల్ సెక్రటరీ, యూనైటెడ్ ఫార్మా ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ ఎల్.చంద్రశేఖర్ తెలియజేశారు. మండలంలోని జెడ్ రాగంపేట పరిధిలోని పరిణయ ఫంక్షన్ హాల్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్, అమరావతి సర్కిల్, రాజమహేంద్రవరం మాడ్యూల్ తుని రీజియన్ రీజనల్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఖాతాదారులకు పూర్తిస్థాయిలో సేవలందించ లేకపోతున్నామన్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజుల పాటు బంద్ చేపడుతున్నట్టు పేర్కొన్నారు. పదవి విరమణ పొందుతున్న తుని రీజియన్ ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్న క్రొవ్విడి శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు యూనియన్‌కు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ ప్రెసిడెంట్ ఆర్ నరేంద్ర కుమార్, రాజమహేంద్రవరం మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్ పేరి శాస్త్రి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.పాపారావు, తుని రీజియన్ అధ్యక్షులు ఎల్.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ఆదర్శ విద్యాలయంలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

తుని రూరల్: హంసవరంలో నిర్వహిస్తున్న ఏపీ మోడల్ స్కూల్ (ఆదర్శ విద్యాలయం)లో 2025–26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 17 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పుల్లా పద్మజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా బోధిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణుల ఉండాలన్నారు. దరఖాస్తు చేయడానికి అవసరమైన సమాచారం తెలుసుకునేందుకు ముందుగా apms.apcfss.in లేదా cse.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. నెట్ బ్యాంకింగ్ ద్వారా మే 22లోగా దరఖాస్తు రుసుము చెల్లించి జనరల్ నంబరు పొందాలన్నారు. జనరల్ నంబరు ఆధారంగా ఆయా వెబ్‌సైట్ల లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేయడానికి ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.150 రుసుం చెల్లించాలన్నారు. రిజర్వేషన్ రూల్స్ ప్రకారం పదో తరగతి మార్కుల మెరిట్‌ను బట్టి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలను ప్రిన్సిపాల్, ఎంఈఓ, విద్యాశాఖ అధికారుల నుంచి తెలుసుకోవాలన్నారు.

విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలి



ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

కాకినాడ సిటీ: విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యపై కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ జిల్లాలో మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కేంద్ర కార్మిక సంఘాలు సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీసీసీటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేశామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా దొడ్డిదారిన ప్రైవేటీకరణ పనులను వేగవంతం చేసిందన్నారు. కేంద్రం ప్రకటించిన ప్యాకేజీతో అప్పులు తీర్చకుండా కార్మికుల జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు దువ్వా శేషుబాబ్జీ, తాళ్లూరి రాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో మార్పులను అందిపుచ్చుకోవాలి


- ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ నరసింహం
- ముగిసిన ఎన్‌ఈఎల్ఎస్ శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నరసింహం

కాకినాడ క్రైం: వైద్య రంగంలో చోటు చేసుకుంటున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుని భావితరానికి ఈ ప్రయోజనాలను అందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ, ఏపీ డీఎంఈ, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం పేర్కొన్నారు. స్థానిక జీజీహెచ్‌లోని స్కిల్ ల్యాబ్‌లో గడచిన ఐదు రోజులుగా జరుగుతున్న నేషనల్ ఎమర్జెన్సీ లైఫ్ సపోర్ట్ (ఎన్‌ఈఎల్ఎస్) శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ వింధ్య నోడల్ అధికారిగా వ్యవహరించారు. శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ, ఏపీ డీఎంఈ, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం, గౌరవ అతిథులుగా మాజీ వీసీ డాక్టర్ బాబ్జీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి హాజరయ్యారు. డాక్టర్ నరసింహం మాట్లాడుతూ స్కిల్ ల్యాబ్‌లో పరికరాలు సమకూర్చడంతో పాటు కీలక శిక్షణలకు అనుగుణంగా సిద్ధం చేయడంలో డాక్టర్ విష్ణువర్ధన్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. డాక్టర్ వింధ్య మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ విభాగాలకు చెందిన 25 మంది వైద్యులు శిక్షణలో పాల్గొన్నారన్నారు. అధునాతన వైద్య విధానాలు, శస్త్ర చికిత్సా రీతులపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అనుబంధ వైద్య విభాగాల మార్గ నిర్దేశంలో ఎన్‌ఈఎల్ఎస్ శిక్షణ జరిగిందని డాక్టర్ వింధ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ ఎంపీఆర్ విఠల్, శిక్షణ నిచ్చిన డాక్టర్లు ప్రకాష్, సూర్యకాంత్‌తో పాటు అనస్థీషియా డాక్టర్లు అచ్యుత్, పర్వీన్, ఉమా మంజుల, అభిలాష్, లక్ష్మీనారాయణ, గైనికాలజిస్టు డాక్టర్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పై డే



పై ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

పిఠాపురం: ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ పై దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పై ఆకారంలో కూర్చుని అభిమానాన్ని చాటుకున్నారు.

వైభవంగా రాజరాజేశ్వరీదేవి వసంతోత్సవాలు

- పాదగయ క్షేత్రంలో 16 రోజుల పండుగ



అమ్మవారికి చండీహోమం నిర్వహిస్తున్న అర్చకులు



వసంతోత్సవ అలంకరణలో స్వామి, అమ్మవార్లు

పిఠాపురం: పిఠాపురం పాదగయ క్షేత్రం ఇలవేల్పు రాజరాజేశ్వరీదేవి అమ్మవారి వసంతోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. మహ శివ రాత్రి, కుక్కుటేశ్వరస్వామి రాజరాజేశ్వరీదేవి అమ్మవార్ల వార్షిక కల్యాణోత్సవం ముగిసిన తరువాత నిర్వహించే 16 రోజుల పండుగ వసంతోత్సవం వేద మంత్రాలతో వైభవంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ పండుగలో అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం అలంకరణ చేసారు. స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్ని అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

పంటలకు వానరాల బెడద



కొత్తపల్లిలో సంచరిస్తున్న కొండముచ్చులు



కొత్తపల్లి పంట పొలాల్లో ఏర్పాటు చేసిన కొండముచ్చు పోస్టర్

పిఠాపురం: రైతులకు వానరాల బెడద తప్పడం లేదు. దొరికిన ప్రతి దానిని నాశనం చేస్తూ రైతులకు కంటి మీద కునుకులేకుండా చేయడమే కాకుండా, మనుషుల మీద దాడికి దిగుతున్నాయి. చేతికొందాల్సిన పంటలను తమ కళ్ల ముందే పాడు చేస్తుంటే చేసేదేమి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో పిఠాపురం, కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాల్లో వరి పంటలు ఇతర పంటలపైన దాడి చేసి తీవ్రంగా నష్ట పరుస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. మరో పక్క తాటి చెట్లపైకి ఎక్కి కల్లు కుండలు నాశనం చేస్తున్నట్లు గీత కార్మికులు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక రైతు తన పొలంలో కొండముచ్చు, పులి బొమ్మల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో వాటిని చూసి కోతులు పొలాల్లోకి రావడానికి భయపడి దూరంగా ఉంటున్నాయని రైతు చెప్పడంతో మిగిలిన రైతులు తమ పొలాల్లో ఈ తరహా బొమ్మలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇప్పుడు పొలాల్లో ఎక్కడ చూసినా కొండముచ్చు, పులుల బొమ్మలు దర్శనమిస్తున్నాయి.